# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 302 పేజీలు - 6 ఆదివారం 22 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

- ఏచూరి ఉండివుంటే ఇలంటి వాటిపై పోరాడేవారు
- ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని బీజేపీ చూస్తోందని.. ఇలాంటి సమయంలో సీతారం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య ఐక్యత దెబ్బతీసే కుట్ర జమిలి ఎన్నికల రూపంలో ఇప్పుడు జరుగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీసేందుకే బీజేపీ ఈ ఎన్నికల కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా వివరాలు 2లో



## ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షిఆత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

## 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

*సొంత బావమరిది కంపెనీకి టెండర్లు కట్టబెట్టిన సిఎం*

*బిజెపి ప్రభుత్వం విచారణ జరపాలని కెటిఆర్ డిమాండ్*




**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు వివరాలు 2లో

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- జలమయం అయిన లోతట్టు ప్రాంతాలు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** భాగ్యనగరం లో భారీ వర్షం పడుతోంది. నగరంలో కుండపోతగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం ధాటికి లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడుతోంది. వర్షం ధాటికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపో యారు.కోఠి, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, నారాయ ణగూడ, ముషీరాబాద్, సికింద్రాబాద్, హిమాయత్ నగర్, ముషీ రాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడ, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కంటోన్మెం ట్, నాగోల్, తార్నాక, నాంపల్లి, లక్డీ కపూల్, బంజా రాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, వివరాలు 2లో

## ప్రజల విశ్వాసానికి తూట్లు

- తిరుమల లడ్డూ కల్తీపై కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈమేరకు కిషన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి వివరాలు 2లో



## 28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము**

**రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజ్గీ ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఐటిడిఎను బలోపేతం చేస్తాం: సీతక్క 2లో



## యథా రాజా తథా పోలీసులు

### - రాష్ట్ర ప్రభుత్వ తీరుపై హరీష్ మండిపాటు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే.. సీనియర్ పోలీస్ అధికారులు పడిన కష్టమంతా వృథా అవుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు పోలీసు అధికారులకు సంబంధించి అవినీతి ఆరోపణలపై వచ్చిన కథనాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. యువ అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వాలు ఆదర్శంగా ఉండి, వాళ్లకి పని పట్ల నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని నేర్పించాలన్నారు. కానీ 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు రాష్ట్రంలో పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు. భారాస అధినేత కేసీఆర్ ఆలోచనలతో గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఆ ప్రక్రియలో ఎందరో తెలంగాణ సీనియర్ ఐపీఎస్ పోలీస్ అధికారుల పాత్ర కచ్చితంగా ఉందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే పోలీస్ అధికారులు పడ్డ కష్టమంతా వృథా అవుతుందన్నారు. ఒక్కసారి ఈ విషయాన్ని తెలంగాణ సీనియర్ పోలీస్ అధికారులు పునరాలోచించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళు లర్పించిన ముఖ్యమంత్రి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల కోరిక మేరకు తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్థంతిని పురస్కరించుకొని ఆయన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు.ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారన్నారు. కాగా, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈ నెల 27న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సహచర మంత్రి వర్గం మంత్రి వర్గం,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతితోనే ఏదైనా సాధించవచ్చు

### - కన్హా సెంటర్ కార్యక్రమాలు అభినందనీయం: ఉత్తమ్

**తొలి అక్షరం/రంగారెడ్డి,సెప్టెంబర్21:** శాంతియుత వాతావరణమే మానవ అభివృద్ధికి కారకమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శాంతితో ఏదైనా సాధించవచ్చన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనం లో 3 రోజుల పాటు యువ సమ్మేళనం జరుగుతుంది. రెండో రోజు శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మార్టిన్ రైజర్ (వరల్డ్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు), నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఇంకా ఈ సదస్సుకు పలు దేశాలకు చెందిన వివిధ రంగాల యువత హాజరయ్యారు. ఈ సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..... ప్రపంచ వ్యాప్తంగా కొన్ని చోట్ల యుద్ధ వాతావరణం ఉందని .. ఇలాంటి సమయంలో శాంతి, సామరస్యం, సద్భావన పెంచడానికి రామకృష్ణ మిషన్ చేస్తున్న కృషిని అభినందించారు. గతంలో బంజరు భూమిగా ఉన్న కన్హా ప్రాంతాన్ని అద్భుతం గా తీర్చిదిద్దామని, కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కన్హా సెంటర్ కు సహాయ సహకారాలుంటాయని అన్నారు. మెడిటేషన్, స్పిరిట్యుయల్ లో కన్హా వాళ్ళు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. కన్హా లో కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్ట్రిక్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఇక ఆఫీస్‌ల నుంచి ఇంటికి వెళ్లే సమయం లో వర్షం కురుస్తుండటంతో ఉద్యోగులు అవస్థలు పడుతు న్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదా రులు ఇక్కట్లు పడుతున్నారు.నగర వ్యాప్తంగా మరో గంట పాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ వాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలకు జీహెచ్ఎంసీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఎవరు బయటికి రావద్దంటూ జీహెచ్ఎంసీ హెచ్చరించింది.



# జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయడానికి సీతారాం లేకపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు.కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన సీతారాం ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి సేవలు మరువలేనివని, దేశంలో అందరికీ సుపరిచితులయ్యారని చెప్పారు. సీతారాం ఏచూరి లోటు పూడ్చలేనిదని సిఎం అన్నారు. దేశంలో ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు అని గుర్తుచేశారు. రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ తీసుకురావడంలో ఆయన కృషి గొప్పదని వివరించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు. ఉపాది హామి, ఆహార భద్రత పథకాలు కమ్యూనిస్టుల ఆలోచనలతోనే వచ్చాయన్నారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని ఈ రోజుల్లో సీతారాం ఏచూరి ఒకే పార్టీలో ఉన్నారని... ఉన్నత కుటుంబంలో పుట్టి.. అణగారిన వర్గాల వారి కోసం సీతారాం ఏచూరి పోరాడారని అన్నారు. సీతారాం ఏచూరి జీవితం యువనాయకులకు ఆదర్శమని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తాను,సీతారాం జేఎన్ యూలో చదువుకున్నామని ..అక్కడే వారితో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఇందిరాగాంధీ యూనివర్శిటీకి వీసీగా ఉన్నారని.. ఆమె రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చామన్నారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి.. ఎత్తివేసిన తరువాత కాలేజీలో చేరామన్నారు. ఏచూరికి హైదరాబాద్‌లోనే వామపక్ష భావాలు ఉండేవని.. ఆయన మూడుసార్లు జేఎన్‌యూ అధ్యక్షులుగా పనిచశారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. క్యాంపస్‌లో విద్యార్యుల అణచివేత ఉండొద్దని పోరాటం చేశారు సెక్యూలర్ ప్రజాస్వామిక విలువలు కాపాడటానికి అన్ని పార్టీలను ఏకం చేయడానికి ఏచూరి ఎంతో కృషి చేశారని తెలిపారు. తేడాలు పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే ఏచూరికిచ్చే నివాళి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు విషయాలు ఏచూరి మన ముందు నిర్దేశిరచిన లక్ష్యాలు అని చెప్పారు. తేడాలను పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే మన ఏచూరికి ఇచ్చే నివాళులు అని అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శనివారం రవీంద్రభారతిలో సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు.

# 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు.రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు.

## ప్రజల విశ్వాసానికి తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఐటిడిఏను బలోపేతం చేస్తాం: సీతక్క

**తొలి అక్షరం/ఆదిలాబాద్, సెప్టెంబరు 21:**ఆదిలాబాద్ జిల్లా అంటే సీఎం రేవంత్ రెడ్డికి అమితమైన ప్రేమ అని మంత్రి సీతక్క అన్నారు. త్వరలో ఈ ప్రాంత సమస్యలను గుర్తించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శనివారం ఉట్నూర్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీడీఏ నిధులకు నోచుకో లేదని.. తమ ప్రభుత్వంలో ఐటీడీఏను బలోపేతం చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ప్రాంతంలో ఆడబిడ్డలను పెళ్లిళ్లు చేసుకొని కొందరు భూములు రాయించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలో దీనిపై నివేదికలను తెప్పిం చుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:**

మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. సచివాల యంలో కార్మిక, ఉపాధి క ల్పన శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్తపడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఐటీఐ, ఏటీసీలేని అసెంబ్లీ సెగ్మెంట్లను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## పాండవుల సాయిలు మృత దేహానికి నివాళులు

- డ్యాగల శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 21:** నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు పాండవుల వెంకటేశ్వర్లు తండ్రి పాండవుల సాయిలు చనిపోవడంతో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీసీ సంఘం నాయకులు గోనెల నరహరి, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్,పాండవుల రాంబాబు, డ్యాగల శ్యామ్ ప్రసాద్, ఈర్ల.రాజు,పిట్టలరామస్వామి,దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, ఈర్ల నరేష్,పాండవుల రాజేశ్వర్,లక్క మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 21:** ఊకల్లు బాలాజీతండాలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవులానాయక్ స్వర్గస్తులైనారు. ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ మాదాసు రవి





**తొలి అక్షరం/ (నెక్కొండ) ప్రతినిధి, సెప్టెంబర్ 21:** మండల కేంద్రంలో అలంఖానిపేట గ్రామానికి చెందిన జల్లె శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాదాసు.రవి,మాజీ వైస్ ఎంపీపి కర్పూరపు శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, చీకటి ఉపేందర్,డెక్క బాబు డాక్టర్, వెంకన్న డీలర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్కలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21 :** కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో వరంగల్ దర్శన్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.డాక్టర్ బచ్చు సింధు ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 100 మంది దాక కాజీపేట పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు పాల్గొన్నారు.





## సామాన్యులకు షాకిచ్చిన కేంద్రం.. వంట నూనె ధరలు భారీగా పెంపు..!


- ఒక నూనె ప్యాకెట్లు 20 రూపాయలు అదనంగా... - 15 లీటర్ల డబ్బా కు 150 రూపాయలు పెంపు - పేదప్రజలు కొనలేని పరిస్థితిలో అయోమయం - ప్రభుత్వం స్పందించి వంటనూనె తగ్గించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్




**తొలి అక్షరం/నరసింహులపేట, సెప్టెంబర్ 21:** ప్రపంచంలోనే అతిపెద్ద ఎడిబుల్ ఆయిల్ దిగుమతిదారుగా ఉన్న భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ముడి మరియు శుద్ధి చేసిన తినదగిన నూనెలపై ప్రాథమిక దిగుమతి పన్నును 20 శాతం పెంచిందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం తెలిపింది. దీంతో వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. సెప్టెంబరు 17 నుంచి క్రూడ్ పామాయిల్, క్రూడ్ సోయాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై 20% ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని విధించినట్లు నోటిఫికేషన్ విడుదల చేశారు.రిఫైన్డ్ పామాయిల్, రిఫైన్డ్ సోయాయిల్ మరియు రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై గతంలో ఉన్న 13.75% సుంకం నుంచి 35.75% దిగుమతి సుంకం ఉంటుంది. దీంతో లీటరు వంట నూనె ధర రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. లీటరుకు రూ.115గా ఉన్న పొద్దు తిరుగుడు నూనె ప్రస్తుతం రూ.130కి చేరింది. పామాయిల్ ధర కూడా100 నుండి 120 భారీగా పెరిగింది. పూజకు ఉపయోగించే నూనె ధర కూడా లీటరుకు రూ.15కు పైగా పెరిగినట్లు తెలుస్తోంది. వంట నూనె ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉండడంతో ఇప్పుడే కొనుగోలు చేయాలని చూస్తున్నారు.**మా నెయ్యిలో ఎలాంటి నాణ్యతా లోపం లేదు: ఏఆర్ డెయిరీ...** హోల్ సెల్ లో పొద్దుతిరుగుడు నూనె లీటరకు రూ.107 నుంచి రూ.115 ఉండేది.. ఇప్పుడు రూ. 122 నుంచి రూ.130కి చేరింది. రిటైల్ మార్కెట్లో రూ.140 వరకు చేరింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం అయినప్పుడు వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. ఆ తర్వాత ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవడంతో నూనె ధరలు దిగివచ్చాయి. తాజాగా ముడి నూనెల దిగుమతి సుంకం పెంచడంతో వంట నూనె ధరలు పెరిగాయి.భారత్ నూనె డిమాండ్‌లో 70% కంటే ఎక్కువ దిగుమతుల ద్వారా వస్తుంది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. ఇప్పటికే ఉల్లి ధర భారీగా పెరిగింది. తాజాగా కేంద్ర నిర్ణయంతో వంట నూనెల ధరలు పెరగడంతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెరిగిన నూనె ధరలు తగ్గించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై సమగ్ర విచారణ చేయాలి

- కోట్ల రూపాయల కుంభకోణం ఆరోపణ - పూర్తి బాధ్యత సంఘ సిఈఓ చిట్టే రవిదే - మాజీ సొసైటీ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి




**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 21:** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సంఘం లిమిటెడ్ ఆధ్వర్యం లో నిర్వహించిన 67వ వార్షికోత్సవ మహా సభ సమావేశం రసాబాగాసాగింది సంఘ సభ్యులు తొగర్ చెన్నారెడ్డి,బాదావత్ విజేందర్,యాట శ్రీను,తదితరులు పలురికార్డులను.మరి యు ఆదాయ,వ్యయ ఆస్తి వివిధ పట్టిక ల ను పరిశీలించడం జరిగింది అయితే ఈ పరిశీలనలో భాగంగా భారీ ఎత్తున అవక తవకలు జరిగాయని నిర్ధారించడం జరిగింది అంతే కాకుండా కోట్ల రూపాయ ల మేర కుంభ కోణంజరిగి ఉంటుందని దానికి సంబంధించినటువంటి పూర్తి స్థాయిలో విచారణ తెలంగాణ సొసైటీ కో–ఆ పరేటివ్ యాక్ట్ 7(1964) సెక్షన్ 51 ప్రకారం జరపాలని దానికి బాధ్యులైన సంఘసీ.ఈ.వో.చిట్టే రవి పై తగుచర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు.తొగురు చేన్నారెడ్డి,బాదావత్.విజేందర్,లఆధ్వర్యంలో జిల్లా కో–ఆప రేటివ్ ఆఫీసర్ కి తమ యొక్కవిన్నపాన్ని అందించడం జరిగింది.

## అధైర్య పడకండి...అండగా మేమున్నాం

- ఐఎన్టియుసి తెలంగాణ,ఏపీ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్21:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ ఎవరు అధైర్య పడకుండా ఉండాలని తెలంగాణ ఏపీ రాష్ట్రాల ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఐఎన్టియుసి ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని ఐఎన్టియుసి సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాలతో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగన్న గౌడ్ మాట్లాడుతూ....గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను నానా ఇబ్బందులకు గురిచేసి ఆర్థికంగా కుంగతీసిందని, ప్రస్తుతం ఉన్న మన ప్రజా ప్రభుత్వం అలాకాకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఐఎన్టియుసి జాతీయ అధ్యక్ష,కార్యదర్శులు జి సంజీవరెడ్డి,ఆర్డి చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ద్వారా పరిష్కరించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు,కోశాధికారి ఆవాల ప్రసాద్,నాయకులు ఆంజనేయులు,ముదిగొండ శ్యామలయ్య,మంగ్య నాయక్,మంద రాజు,చిమ్మ శంకర్,గూడెల్లి యాకన్న,గడ్డం రమేష్,బద్రు నాయక్ అన్ని జిల్లాల ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే దొంతి

- 8 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**తొలి అక్షరం/చెన్నారావుపేట, సెప్టెంబర్ 21:** బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిగారు అండగా నిలిచారు..16 చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది నాగరాజు దాడిలో తల్లిదండ్రులు బాణోత్ శ్రీను సుగుణలను కోల్పోయిన పిల్లలు దీపిక మదన్ లకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిగారు అండగా నిలిచారు.ఆనాటి ప్రేమోన్మాది హత్యలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను పరామర్శించినపుడు ఇచ్చిన హామీ మేరకు సీఎం నిధి నుండి 8 లక్షల రూపాయలను చెక్కు రూపములో నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు సర్వం కోల్పోయిన పిల్లలకు అందించారు.అనంతరం దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు మరియు వారి రక్షణకు ప్రభుత్వం భాద్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు..పిల్లలకు భవిష్యత్తులో పై చదువుల నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు..అనంతరం పిల్లలు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ఏసీపీ కిరణ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాణోత్ రమేష్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్ మాజీ ఎంపీటీసీ జిల్లా మహిళ కార్యదర్శి రమాబాయి మైబూసింగ్ రాథోడ్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ నాయకులు లాల్ సింగ్ ధన్సింగ్ నాయక్ సూఖ్య శంకర్ కిషన్ మాణిక్యాం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్ మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రావులు వెంకన్న యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సామాజికమాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి...


- ఇన్ స్ట్రాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు
- రఘును అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్..



**తొలి అక్షరం/మహబూబాబాద్, సెప్టెంబర్ 21:** సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులు పేట మండలం లోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్ట్రాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు. పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ.. అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది.లి ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేదితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ..కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుడ్డెల వినోద్‌లి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు న్యాయం జరుగుతుంది.!!

- దుక్ప్రచారం నమ్మవద్దు.
- రాజకీయ లబ్ధి కొరకే అమాయకులను రెచ్చగొడుతున్నారు..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్21:** వరద బాధితులకు న్యాయం జరుగుతుందని, చెబుతూనే దుర్ప్రాచారం నమ్మవద్దు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డిఅన్నారు. మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు గృహాలు గృహోపకరణాలపై సంబంధిత జిల్లా మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యటించి నష్టాలపై అంచనాలు వేయడంజరిగిందన్నారు.ఈ సందర్భంగా బాధితులను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం ప్రకటించిన వరద బాధితులకు సహాయంను జీర్ణిరించు కోలేనివారు అమాయక ప్రజలను రెచ్చగొట్టి,మండల జిల్లా స్థాయిలో ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు.వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల లబ్ధి కొరకు చౌకబారు పనులుచేయడం మానుకోవాలని లేనియెడల ప్రజా క్షేత్రంలో ప్రజలు బుద్ధి చెప్పడం జరుగుతుందన్నారు.వరద బాధితులకు ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని అప్పటివరకుసమన్వయంపాటించాలన్నారు. **చెరువు కట్ట మరమ్మతులకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయం..** భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువు కట్ట మరమ్మతులకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయం మని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి అన్నారు.రావిరాల గ్రామంలో తూఫాన్ వరద తాకిడికి పెద్ద చెరువు కట్ట పూర్తిగా తెగిపోయి చెరువులో నీళ్ళు లేకుండా పోవాడం చూసి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బట్టు మాధవ రావు సోదరులు బట్టు భూలోక రావు,వారి కుమారుడు నాని 50 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిందన్నారు. ఈ సందర్భంగా రావిరాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.

# రేపట్నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆది, సోమవారాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉదయం 11గంటలకు ఖమ్మం నగరం ఒకటవ డివిజన్ లోని రైస్ మిల్లు రోడ్డులో, మధ్యాహ్నం 12గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెం రోడ్డు నెంబర్ 8 లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు నేలకొండపల్లి మార్కెట్ యార్డులో జరిగే నేలకొండపల్లి మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. అలాగే సోమవారం ఉదయం 08.00 గంటల నుంచి ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం, ఇల్లందు మండలంలోని ముకుందాపురం, మెడికుంట, ఎల్లందుల్లపాడు, బుగ్గవాగు, బొజ్జాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# సామాజిక మాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి...

- సోషల్ మీడియా సహాయంతో రూ.21 లక్షలు
- పేద ప్రజలకు సహాయం చేసిన కురవి యువకుడు రఘు
- రఘును అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్..



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 21:** సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందు బాటులోకి వచ్చిందని, సామాజిక మాద్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగ పడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్ట్రాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు. పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ.. అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది. ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. మత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి నిషేదితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు. తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ..కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి అండగా ఎమ్మార్వో

- బాధిత రైతు పేరు మీద తిరిగి 25 గుంటలు రిజిస్ట్రేషన్...
- అయ్యా నేను బ్రతికే ఉన్నాను అనే తొలి అక్షరం కథనంపై స్పందించిన పర్వతగిరి ఎమ్మార్వో వెంకటస్వామి...




**తొలి అక్షరం /పర్వతగిరి, సెప్టెంబర్ 21:** రైతు బ్రతికి ఉండగానే చనిపోయినట్లుగా చిత్రీకరించి రైతు పేరు పై ఉన్న భూమిని వేరే వాళ్ళ పేరుపై పట్టా మార్పిడి చేశారని ఇటివలే తొలి అక్షరం పత్రికలో కథనం వచ్చిన విషయం విదితమే... వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు సర్వే నె. 185/7/1 విస్తీర్ణం ఎకరం 25గుంటల వ్యవసాయ భూమిని వేరే వారు బ్రతికి ఉండగానే దళారులు గత తహసిల్దార్ కోమీ అక్రమ రిజిస్ట్రేషన్ చేయగా ప్రస్తుత తహసిల్దార్ వెంకటస్వామి విచారణ చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి ప్రత్యేక చోరవ తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిందని నిర్ధారణ చేసి చేసుకున్న తర్వాత 25 గుంటలు రిజిస్ట్రేషన్ చేసుకున్న మహమ్మద్ అసిఫ్ ఉల్లా తో మాట్లాడి బాధిత రైతుకు తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని కోరిన వెంటనే రిజిస్ట్రేషన్ చేయడానికి ఒప్పుకొని శనివారం రోజు బాధిత రైతుకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.


తొలి అక్షరం

అయ్యా నేను బ్రతికే ఉన్నాను

- బతికుండగానే చనిపోయినట్లు చిత్రీకరించి మా పట్టా లాక్కున్నరంటున్న బాధితులు - కలెక్టర్,ఎమ్మార్వో,ఎస్పీలకు ఫిర్యాదు

నేను ఎవరికీ భూమి అమ్మలేదు: ఎర్రం మల్లయ్య

పోలీసులు రెవెన్యూ అధికారులు చట్టరిత్య చర్య తీసుకోవాలని వేడుకుంటున్నా..: ఎమ్మార్వో కొమిపై పలు ఆరోపణలు

సమస్య మా దృష్టికి వచ్చింది: ఎమ్మార్వో వెంకటస్వామి

## మిగతా భూమి కూడా మా పేరున చేయాలి: బాధిత రైతు ఎర్రం మల్లయ్య

నా పేరు మీద ఎకరం 25 గుంటలు ఉంటే అది గత అధికారులు దళారులు నేను చనిపోయిన సృష్టించి వేరే ఇద్దరు పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. కలెక్టర్ గారిని స్థానిక ఎమ్మార్వో ని సంప్రదించాను వారు విచారణ చేసి నాకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి ఈరోజు 25 గుంటలు రిజిస్ట్రేషన్ చేపించి పట్ట పాస్ బుక్ నాకు ఇచ్చారు. మిగతా ఎకరం భూమి కూడా చేయిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నాకు జరిగిన అన్యాయాన్ని ప్రజల ముందు ఉంచిన తొలి అక్షరం పత్రికకు మరియు మిగతా తోటిపత్రిలకు ఎమ్మార్వో వెంకటస్వామి గారికి మా కుటుంబం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

# సమ్మిగౌడ్ ఫౌండేషన్ మురళి అన్న కుటుంబానికి బియ్యం అందజేత




**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 21:** ఇనుగుర్తి మండల కేంద్రం లోని ప్రవేట్ ఉపాద్యాయులు వెనన్నగండ్ల మురళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇట్టివిషయాన్ని గ్రామస్థులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు తెలియజేయగా స్పందించిన సమ్మిగౌడ్ ఒక క్వింటా బియ్యంను మురళి దశాదిన కర్మకై పంపించడం జరిగింది.ఇట్టిబియ్యం ను పీఏసీఎస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న సమక్షంలో కూటికంటి మధు,వేముల శ్రీను,గ్రామంలోని ప్రముఖుల మధ్య మురళి కుటుంబం కు అందచేశారు.సమ్మిగౌడ్ మురళి కుటుంబంతో చారవాని ద్వారా మాట్లాడి భవిషత్ లో మురళి కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఏ యెస్ ఐ కందునూరి వెంకన్న,బొబ్బిలి మహేందర్ రెడ్డి,గంజి వీరేందర్ రెడ్డి,బూర రజినీకాంత్,కొట్టం రాము,గుండ్రపెల్లి రవిందర్, బండి వెంకన్న,నాగన్న, సాంఘీక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్,అనూష,మహేశ్వరి, కవిత,గంగ టీచర్ లతో పాటు మురళి భార్య, కొడుకు,కూతురు ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 21:** మోడల్ పాఠశాలలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు బోధించుటకు అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు జీవశాస్త్రం, బోటనీ, సోషల్/ ఎకనామిక్స్బోధించుటకు అనుభవం మరియు అర్హత కలిగిన అభ్యర్థులను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు ఎమ్మెస్సీ బోటనీ, ఎంఏ ఎకనామిక్స్ తో పాటు బీఈడీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంగ్లీష్ లో బోధించే సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ప్రతి నెల (వంద) పీరియడ్స్ కు గౌరవ వేతనం పిరియడ్ కు రూ. 182 ల చొప్పున నెలకు రూ. 18,200 చెల్లించబడును ఆయన తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగి వారు ఈ నెల 23 వ తేదీన అనగా సోమవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ స్కూల్, నర్సింహులపేట యందు తగ్గిన ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూ, డెమోకానికి హాజరుకాగలరని ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి తెలిపారు.

# ఎడ్జెర్ల గ్రామాన్ని సందర్శించి బోర్లను కాలనీవాసులతో కలిసి ప్రారంభించిన సీఈఓ డాక్టర్ వివేక్



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 21:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల గ్రామపంచాయతీలో కాలనీ వాసుల గత 30 సంవత్సరాల నుండి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎండకాలంలో కిలోమీటర్ దూరం నడిచి వ్యవసాయబావుల నుండి నీరు తెచ్చుకోని జీవనాన్ని గడుపుతున్న పరిస్థితిని ప్రజా సేవకుడు ప్రజల పక్షాన నిలబడే నాయకుడు కిసాన్ పరివార్ అధినేతకు సమస్యను తెలియజేయ గానే తక్షణమే స్పందించి కాలనీలో రెండు బోర్లు వేయించారు. అవి సక్సెస్ కావడంతో కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.కిసాన్ పరివార్ సంస్థ సీఈవో వివేక్ శనివారం ఎడ్జెర్ల గ్రామాన్ని సందర్శించి బోర్లను కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సీరోలు మండలంలోని దుబ్బ తండ, నెల్లికుదురు మండలంలోని వాయిలాల ప్రజలకు ఆకేరు వాగు వరద ప్రవాహానికి తీవ్ర నష్టం జరిగి కొన్ని ఇల్లు పాక్షికంగా దెబ్బ తినడంతో పునర్నిర్మానం కోసం కిసాన్ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ నిమిత్తం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.



# స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

**తొలి అక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 21:** పర్వతగిరి మండల కేంద్రంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఆశ కార్యకర్తలు అంగన్వాడీలు వివో అధ్యక్షురాలు మహిళా సంఘ సభ్యురాలు గ్రామ ప్రజలు అందరితో గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించి సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత ఈ సేవ ప్రోగ్రాముల గురించి అందులో భాగంగా ఈరోజు మంచినీటి క్లోరినేషన్ మరియు తడి పొడి చెత్త సేకరణ దానివల్ల లాభాలు ప్లాస్టిక్ నివారణ వల్ల లాభాలు మన ఇల్లు మన గ్రామం మన మండలం మన జిల్లా మన దేశం స్వచ్ఛంగా మారుటకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పరిశుభ్రమైన దేశంగా ప్రకటించుకోవడానికి అందరూ పాల్గొనాలని మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుటకై అహర్నిశలు శ్రమిస్తున్న సత్య సైనికులు అయినటువంటి గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ పాక శ్రీనివాసులు ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శి రఘు స్కూల్ హెడ్మాస్టర్లు మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు సీసీ కాంతయ్య సందేశం ఇస్తూ పాల్గొనడం జరిగింది.






# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

**- సైకాలజిస్ట్ సత్య హ్యూమన్ రైట్స్**




**తొలి అక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 21:** పర్వతగిరి మండల కేంద్రంలో విద్యార్థులు ఒత్తిడిని జయించాలని సైకాలజిస్ట్ మరియు మోటివేషనల్ స్పీకర్ సత్య హ్యూమన్ రైట్స్ అన్నారు. పర్వతగిరి మోడల్ స్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ తరగతులకు హాజరై ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఒత్తిడిని జయిస్తూ క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. లక్ష్యం లేని విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోలేదని గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు నిరంతరం ఏకాగ్రతతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీశైలం, హ్యూమన్ రైట్స్ జయరాజ్ , బుగ్గ. కల్పన మానవ హక్కుల న్యాయ సలహాదారు) (%వాదీ%), కరీం ప్రచార అధికారి, మధు ఆర్గనైజర్ రాహుల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేరెంట్ టీచర్ సమావేశం



**తొలి అక్షరం/పర్వతగిరి, సెప్టెంబర్ 21:** రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన పేరెంట్ టీచర్ సమావేశం పర్వతగిరి మండల కేంద్రంలో ని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు పాలుపంచుకోవాలని, సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని తల్లిదండ్రులను కోరారు . విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు.. ప్రతినెల మూడవ శనివారం ప్రతి పేరెంట్ తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థుల నడవడిక మరియు మత్తు పదార్థాల అలవాట్లు, సెల్ ఫోన్ దుర్వినియోగం గురించి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.. ఈ సమావేశంలో 30 పైగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాను పోషణ లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి రాజమణి**

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 21:** ఆరోగ్య శాఖ వారి సమన్వయం తో జిల్లా లో పి హెచ్ సి స్థాయి నుండి 0-6 సంవత్సరాల పిల్లల పోషణ లోపం గుర్తించి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దాలని రాజమణి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. లలిత దేవి మాట్లాడుతూ.. జిల్లా లో ప్రతీ వారం అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అన్ని వయస్సుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాము అని, రక్తహీనత శిభిరాలను నిర్వహించి గర్భిణీ, బాలింతలు మరియు కిషోర బాలికలకు పరీక్షలు నిర్వహిస్తామని, జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి డి పి వో లు సూపర్వైజర్స్, పోషణ్ అభియాన్ టీం పాల్గొన్నారు.



# సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

**- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి**

**- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి**

**- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి**

**- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21:** ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రిగారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి.రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిత్తల్ పాల్గొన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ శ్రీ వి. లచ్చి రెడ్డి, ట్రెసా అధ్యక్షులు శ్రీ వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కే. చంద్ర మోహన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో బదిలీలు అయిన తహసీల్దార్లను పాత స్థానంలోనే కొనసాగించాలని అలాగే ఎమ్మార్వో, ఆర్డీవో పదోన్నతులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులు, తహసీల్దార్ల ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, వాహనాల అద్దె బకాయిలు తదితర అంశాలను ఆయా సంఘాల ప్రతినిధులు మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాను స్వాగతించారు. అలాగే SCS కోటా కింద 13 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లకు IAS క్యాడర్‌ల కన్ఫర్మేషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్వో స్థాయి అధికారులతో, అక్టోబర్ 6వ తేదీన ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

---

# అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ

**- నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్**

**- ఏచూరీతో మాబంధం రక్త సంబంధం**

**- రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కెటిఆర్**





**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్21:** అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కామ్రేడ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

---

# అరికెపూడి నేతృత్వంలో తొలిసారి పిఎసి భేటీ

**- సమావేశాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్**

**- చైర్మన్ నయామకమే తప్పన్న ప్రశాంతరెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్21:** తొలిసారి ఏర్పడ్డ పిఎసి భేటీని విపక్ష బిఆర్ఎస్ బహిష్కరించింది. తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో పీఏసీ సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ అరెకపూడి గాంధీ అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు, పీఏసీ సభ్యులు హాజరయ్యారు. పీఏసీ సమావేశాన్ని భారాస సభ్యులు బహిష్కరించారు. ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించడంపై శ్రీధర్‌బాబును నిలదీశారు. పీఏసీ ఎంపిక తీరును నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించామని భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఎంపిక అప్రజాస్వామికంగా జరిగిందన్నారు. ఇటీవల పీఏసీ ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించ డాన్ని భారాస నేతలు విమర్శించారు. ఈక్రమంలో భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, గాంధీ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకున్నారు. అరికెపూడి నియామకం తరవాత శనివారం తొలిసారిగా పీఏసీ సమావేశమైంది. అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన కాసేపటికే బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వాదానికి దిగారు. అర్హత లేని గాంధీకి పీఏసీ ఛైర్మన్‌గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 11 గంటల తర్వాత సమావేశమైన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబుతోపాటు సభ్యులైన ప్రశాంత్ రెడ్డి, రావూరి ప్రకాశ్ రెడ్డి, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గంగుల కమలాకర్, రామ్‌రావు పవార్, అహ్మద్ బిన్న అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు సహా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, బానుప్రసాద్‌రావు, జీవన్ రెడ్డి, ఎల్ రమణ హాజర య్యారు. అసెంబ్లీ కమిటీలో హాల్‌లో జరిగిన సమావేశం ప్రారం భమైన కొద్దిసేపటికి వివాదం మొదలైంది. అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా నియమించడంపై బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. ఎంపిక తీరు సరిగా లేదని వాగ్వాదానికి దిగారు.వాటిలో ఒకటే ఈ ప్రజాపద్దుల కమిటీ. కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తికి పీఏసీ ఛైర్మన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ మండిపడింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి తీవ్ర పదజాలంతో పార్టీ మారిన వ్యక్తులను టా÷-గ్గ÷ట్ చేశారు. దీంతో రెండు రోజుల పాటు మెదక్ అంతా అల్లాడిపోయింది.



# హర్యానా రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అంబర్ పెట్ శ్రీనివాస్ యాదవ్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** హర్యానా రాష్ట్రం రేవారి నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఏఐసీసీ ఓబీసీ నేషనల్ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ కుమారుడు చిరంజీవి యాదవ్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ అంబర్ పెట్ శ్రీనివాస్ యాదవ్ ప్రచారంలో భాగంగా అంబర్ పెట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. హర్యానాలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ప్రభుత్వ ఏర్పడిన వెంటనే గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.మా మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నెరవేరుస్తాము అన్నారు. అక్టోబర్ 5న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండాల విక్రమార్క, రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండేపాక కరుణాకర్, ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ హయత్ నగర్ రాజ్ కుమార్ యాదవ్, రామిళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలు నేపథ్యంలో మంథని బిల్ కలెక్టర్ సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**తొలి అక్షరం/మంథని, సెప్టెంబర్ 21:** అవినీతి ఆరోపణ నేపథ్యంలో మంథని మున్సిపాల్టీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.మంథని పట్టణ నివాసి సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సెప్టెంబర్ 19, 2024 రోజున బిల్ కలెక్టర్ రాజు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించారు. ఇంటి పన్ను 50 వేలు పెండింగ్ ఉన్న నేపథ్యంలో పున పరిశీలించే అంశంలో బిల్ కలెక్టర్ ను ఫిబ్రవరి 2024 నెలలో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సంప్రదించగా 25 వేల రూపాయలు చెల్లించాలని చెప్పారని 14 వేల రూపాయల నగదు, ఫోన్ పే ద్వారా 11 వేలు చెల్లించిన తర్వాత ఇంటి పన్ను రసీదు కోరగా 647 రూపాయలకు మాత్రమే ఇంటి పన్ను రసీదు అందించారని ఈ ఫిర్యాదులో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ తెలిపారు. సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ ఫిర్యాదు అందుబాటులో ఉన్న ఆధారాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిల్ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. సస్పెన్షన్ కాలంలో బిల్ కలెక్టర్ మంథని హెడ్ క్వార్టర్ అనుమతి లేకుండా వదిలి వెళ్ళవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది.

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**తొలి అక్షరం/కోరుట్ల సెప్టెంబర్ 21:**మెట్ పల్లి పద్మశాలి పట్టణ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడుమాజీ మంత్రి దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి శాస్త్రి చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఆయన చేసిన సేవలు పలువులు కొనియాడారుఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యాన పెల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనందు కార్యదర్శి భీమనాతి సత్యనా రాయణ బెతు భాస్కర్, అన్నం నాగరాజు , గుంటుక గౌతం వద్దేపల్లి శ్రీనివాస్ ద్విజేందర్ 24 వాడ్ల పద్మశాలి సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఆది హీరోగా సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'




తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంటుందన్న విషయం తెలిసిందే. అయితే తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న మరో పాన్ ఇండియా సూపర్ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్ అందరిలోనూ ఉత్కంఠను ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ఎ÷–లాన్ చేస్తున్నాం. ఈ దీపావళి సీజన్‌లో ఫ్యామిలీ చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.

# నటీమణులు ధైర్యంగా ఉండాలి

**- పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి: నటి ఐశ్వర్య రాజేశ్**

జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ వైరల్‌గా మారిన తరుణంలో చిత్ర పరిశ్రమలో వేధింపులపై నటి ఐశ్వర్య రాజేశ్ స్పందించారు. నటీమణులు ధైర్యంగా ఉండాలని తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. నేను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు 12 ఏళ్లు అవుతోంది. కాలానుగుణంగా ఎన్నో మార్పులు జరిగాయి. చిత్ర పరిశ్రమలో నేను ఎలాంటి వేధింపులు ఎదుర్కోలేదు. వేధింపులకు పాల్పడిన దోషులకు సరైన శిక్ష పడాలి. చిత్ర పరిశ్రమకు సంబంధించి మహిళలకు నేను ఇచ్చే సలహా ఒక్కటే. మీరు ధైర్యంగా ఉండండి. చొరవ తీసుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే స్పందించండి. గట్టిగా మీ స్వరాన్ని వినిపించండని తెలిపారు. అవుట్‌డోర్ షూట్స్‌కు వెళ్లినప్పుడు సరైన వసతుల్లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. టాయిలెట్స్ కూడా సరిగ్గా ఉండటం లేదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఓ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండీషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇదేతరహా కమిటీని అన్ని చిత్ర పరిశ్రమల్లో ఏర్పాటుచేయాలని నటీనటులు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే నటి రోహిణి అధ్యక్షతన కోలీవుడ్‌లో ఓ కమిటీ ఏర్పాటు అయింది. వేధింపులు ఎదురయ్యాయని ఎవరైనా తమ



వద్దకువస్తే.. ఆ ఫిర్యాదును సైబర్ పోలీస్ విభాగానికి అందజేస్తామని రోహిణి తెలిపారు. దోషిగా తేలిన వారిని దాదాపు ఐదేళ్లు కోలీవుడ్ నుంచి బ్యాన్ చేస్తామని అన్నారు.

# దేవర స్పెషల్ షోలకు అనుమతి

**- ఎపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎన్టీఆర్**

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'జాన్వీకపూర్ కథానాయిక కాగా సైఫ్ అలీఖాన్ కీలక పాత్ర పోషించారు. ఈ నెల 27న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ అభిమానులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రత్యేక షోలకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది.టికెట్ ధరలు, స్పెషల్ షోల విషయంపై ఇటీవల 'దేవర' టీమ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ తాజాగా జీవో విడుదల చేసింది. ఈమేరకు తొలిరోజు అర్ధరాత్రి 12 గంటల షోతో పాటు ఆరు ఆటలకు అనుమతిచ్చింది. 28వ తేదీ నుంచి ఐదు ఆటలకు పర్మిషన్ ఇచ్చింది. అలాగే టికెట్ ధరలను సైతం పెంచుకోవడానికి వెసులుబాటు కల్పించింది. సింగిల్ స్క్రీన్స్‌లో జీఎస్టీతో కలిసి అప్పర్ క్లాస్ రూ.110, లోవర్ క్లాస్ రూ.60, మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో రూ.135 వరకూ పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. మరోవైపు తెలంగాణలోనూ స్పెషల్ షోలకు ప్రభుత్వం ఓకే చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. తొలిరోజు అర్ధరాత్రి 1 గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు అంగీకరించారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంచుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. స్పెషల్ షోలకు అనుమతించడంతో సీఎం చంద్రబాబునాయుడు.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి నటుడు ఎన్టీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సినిమాకు సహకారం అందిస్తున్న మీకు కృతజ్ఞతలు. సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌గారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.




# రొమాంటిక్ కామెడీ మూవీగా రాజసాబ్

**- చిత్ర విశేషాలు పంచుకున్న మాళవిక**

వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమారి తదితరులు ఆడి పాడనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి మాళవిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన తాజా చిత్రం 'యుధ్రా' ప్రచారంలో పాల్గొన్న ఆమె 'రాజాసాబ్' షూటింగ్‌పై ఓ అప్‌డేట్ ఇచ్చారు. రాజాసాబ్ రొమాంటిక్ కామెడీగా రానుంది. నేను ఈ చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఇప్పటివరకు సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. ఇందులో నా పాత్రకు ప్రాధాన్యం ఉంది. ఇలాంటి సినిమాలో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఇది ముస్తాబవుతోంది. ప్రస్తుతం సగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ ఇంటి భోజనానికి ఎవరైనా ఫిదా కావాల్సిందే. భోజనమంటే ఏదో ఒక కర్రీ, బిర్యానీ తెప్పించడం కాదు.. ఏకంగా పెద్దపెద్ద పాత్రల్లో ఒక గ్రామానికి సరిపోయేంత ఆహారాన్ని ఏర్పాటుచేస్తాడు. ఇప్పటివరకు నేను అలాంటి రుచికరమైన ఆహారాన్ని తినలేదు అంటూ ప్రభాస్‌పై మాళవిక ప్రశంసలు కురిపించారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఇది రానుంది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో హారర్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు టాక్. ఇప్పటివరకూ ప్రభాస్ చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. అంతేకాదు, మూవీ విజువల్ వండర్‌లా ఉంటుందని నిర్మాత ఓ సందర్భంలో తెలిపారు. 'బాహుబలి' తర్వాత భారీ బ్జడెట్ చిత్రాల్లో కనిపించిన ప్రభాస్ పాత్ర ఇందులో రిఫ్రెషింగ్ ఉంటుందని, అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ సినిమా వచ్చే ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే.



# ఎమర్జెన్సీ మూవీకి విడుదల కష్టాలు

బాలీవుడ్ క్వీన్, మండి లోక్‌సభ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ కీ రోల్‌లో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది నవంబరు 24న విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత కూడా ఈ సినిమా థియేటర్స్ వద్దకు వెళ్లలేదు. ఇక ఇప్పటి వరకూ ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి సర్టిఫికెట్ జారీ చేయలేదు. దీనిపై కంగన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సినిమా రిలీజ్ ఆలస్యమయ్యే కొద్దీ ఎన్నో నష్టాలు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని ఏ విధంగా తెరకెక్కించానో నాకు తెలుసు. చిత్ర పరిశ్రమ నుంచి నాకు ఎలాంటి మద్దతూ లభించలేదు. జీ, కొందరు వ్యక్తుల భాగస్వామ్యంతో దీన్ని నిర్మించాను. ఈ సినిమా రిలీజ్ ఆలస్యం కారణంగా ఎన్నో నష్టాలు ఎదుర్కొంటున్నాం. మా చిత్రాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాల్సిన బాధ్యత సెన్సార్‌పై ఉంది' అని కంగన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1972లో విధించిన ఎమర్జెన్సీ కాలంనాటి రాజకీయ పరిణామాల గురించి ఈ సినిమాలో వివరించారు. అయితే, సిక్కుల మతస్థుల మనోభావాలు దెబ్బతీలా ఈ సినిమా తీశారని ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ ఆరోపిస్తోంది. అకాల్ తఖ్త్ సాహిబ్‌పై బాంబు దాడి, ఆపరేషన్ బ్లూ స్టార్, ఎమర్జెన్సీ టైంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలను విస్మరిస్తూ.. కథను పూర్తిగా ఒకవైపు మాత్రమే చూపించారని కొన్ని వర్గాలు సినిమాని వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. శాంతిభద్రతలకు ముప్పు ఉందనే కారణంతో సెన్సార్ బోర్డు సర్టిఫికేషన్ ఇచ్చేందుకు నిరాకరించడంపై స్పందించింది. ఈ నెల 25లోగా నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది.' ఎమ్జర్గ÷న్సీ' చిత్రంలో జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు. జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్న ఈ చిత్రంలో మహిమా చౌదరి, మిలింద్ సోమన్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

